


www.humanrightstodaynews.com

# హ్యూమన్ రైట్స్ టుడే

పవర్ ఆఫ్ జర్నలిజం...| తెలుగుదినపత్రిక

● తెలంగాణ ● ఆంధ్రప్రదేశ్ బుధవారం, 18-12-2024, వెల : 5/- పేజీలు-6

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సిందే



### లేదంటే ఆందోళనలు చేస్తాం : ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.

# అసెంబ్లీలో రైతు రణం

- చేతులకు బేడీలు.. బ్లాక్‌డ్రెస్‌తో అసెంబ్లీకి బీఆర్ఎస్ సభ్యులు
- నినాదాలతో హెూరెత్తిన శాసనమండలి
- రైతుల అరెస్టులపై వాయిదా తీర్మానానికి పట్టు.. స్పీకర్ తిరస్కరణ
- సర్కార్ సమాధానమివ్వక సభకు విరామం
- తిరిగి ప్రారంభమైనా పట్టువీడని బీఆర్ఎస్
- సభ్యుల నిరసనల మధ్యనే బిల్లుల పాస్



హైదరాబాద్, డిసెంబర్ 17 : పరిశ్రమల పేరిట బలవంతంగా గుంజుకోవాలని చూస్తే, తమ భూములను ఇచ్చేది లేదంటున్న రైతుల పక్షాన అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు సర్కార్‌ను నిలదీశారు. మంగళవారం సెషన్ ప్రారంభం కాగానే, ఇదే అంశంపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. 'రాష్ట్రంలో పరిశ్రమల పేరిట సాగు భూముల బలవంతపు సేకరణను వ్యతిరేకిస్తున్న అమాయక రైతుల అక్రమ అరెస్టులు, నిర్బంధం, అరెస్టు చేసిన రైతులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి' అనే అంశంపై బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్, హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, మాణిక్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, విజయుడు, అనిల్‌జాదవ్ ఇచ్చిన వాయి దా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల చట్టబద్ధతపై చర్చించాలని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామచంద్రస్వామి ఆలయానికి చెందిన భూములను సాగుచేసుకుంటున్న రైతులకు రైతుబంధు, పంట రుణాలు, పట్టాలు ఇవ్వాలంటూ సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని సైతం స్పీకర్ తిరస్కరించారు. తాము ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి అవకాశం ఇవ్వకపోయినా కనీసం చర్చకు అనుమతించాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. స్పీకర్ ససేమిరా ఒప్పుకోకపోవడంతో బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. ఈ పరిస్థితుల్లో సభను స్పీకర్ వాయిదా వేశారు.

## ఏడాదిలో 1.23 లక్షల కోట్ల అప్పు

- అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన ఆర్థిక మంత్రి భట్టి
- ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో రూ. 51,277.71 కోట్లు
- ఎఫ్ఆర్‌బీఎం యేతర రుణాలు మరో రూ. 62 కోట్లు
- రూ. 10,099.70 కోట్లకు చేరిన ఇతర రుణాలు



హైదదరాబాద్, డిసెంబర్ 17 : తమ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1.23 లక్షల కోట్ల అప్పు చేసినట్టు శాసనసభ సాక్షిగా ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రశ్నకు గానూ ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో తీసుకున్న రుణాలెన్ని? దాని పరిధిలోకి రాకుండా తీసుకున్న రుణాలెన్నో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద, కే సంజయ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్ర శ్నించారు. దీనికి భట్టి సమాధానం ఇస్తూ, 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ రుణాలు, ప్రభుత్వేర రంగాలకు ఇచ్చిన గ్యారెంటీల వివరాలు వెల్లడించారు. నవంబర్ 30 వరకు ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న రుణాలు రూ. 51,277.71 కోట్లు అని, కార్పొరేషన్లు, ఎస్‌పీవీలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం యేతర రుణాలు రూ. 61,991.14 కోట్లు అని, ఇతర రుణాలు రూ. 10,099.70 కోట్లు అని తెలిపారు. తమ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధిని దాటి అప్పులు చేయబోదని చెప్పారు. అప్పులపై చర్చ సందర్భంగా భట్టి మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. వచ్చే 30 ఏండ్లలో వసూలయ్యే జీఎస్టీని ఇప్పుడే తమకు ఇచ్చేసి ఆ తర్వాత నింపాదిగా దానిని వసూలు చేసుకోవాలని అదానీ, అంబానీలను కోరితే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సభ్యులు 'రేవంత్-అదానీ భాయ్‌భాయ్' అని నినాదాలు చేశారు. కాంగ్రెస్ సర్కారు మంగళవారం ఆర్బీఐ నుంచి మరో రూ.1,500 కోట్ల రుణం తీసుకున్నది. రూ.1000 కోట్ల విలువైన ఒక బాండ్‌ను 23 ఏండ్ల కాలానికి, రూ.500 కోట్ల విలువైన బాండ్‌ను 22 ఏండ్ల కాలానికి ఆర్బీఐకు జారీచేసి ఈ రుణం పొందింది. ఈ విషయాన్ని ఆర్బీఐ మంగళవారం వెల్లడించింది. ఇప్పటివరకు ఒక్క ఆర్బీఐ నుంచే రూ. 55,618 కోట్ల అప్పు సమీకరించుకున్నది. నిరుడు డిసెంబర్ 12న ఆర్బీఐ నుంచి రూ.500 కోట్లతో మొదలుపెట్టిన ప్రభుత్వం తాజాగా ఇప్పుడు మరో రూ.1,500 కోట్ల రుణం తీసుకున్నది.

## జమిలి బిల్లుకు టీడీపీ మద్దతు

### జేపీసికి పంపుతామన్న అమిత్ షా




ఢిల్లీ: లోక్‌సభలో ప్రవేశపెట్టిన జమిలి ఎన్నికల బిల్లు కు తెలుగుదేశం పార్టీ మద్దతు పలికింది. దేశవ్యాప్తంగా నిర్వహించే ఎన్నికల విధానం సరళీకృతం అవుతుందని టీడీపీ పేర్కొన్నది. కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చం ద్రశేఖర్ మాట్లాడుతూ.జమిలి ఎన్నికల నిర్వహణ ద్వారా ఖర్చు తగ్గుతుం దన్నారు.ఓటర్ల సంఖ్య కూడాపెరుగుతుంద న్నారు. దేశవ్యాప్తంగాఎన్నికల నిర్వ హణ ద్వారా సుమారు లక్షకోట్లు ఖర్చు అవుతుందని, అయితే జమిలి నిర్వహ ణతో ఆ ఖర్చు తగ్గే ఛాన్సు ఉం దన్నారు. ఏకనాథ్ షిండే వర్గానికి చెం దిన శివసేన పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇచ్చింది.జమిలి బిల్లు కేంద్ర క్యాబి నెట్ ముందు చర్చకు వచ్చిన సమయంలో.. ఆ బిల్లును పార్లమెంట్ స్థాయి సంఘా నికి పంపాలని ప్రధాని మోదీ సూచన చేసినట్లు కేంద్ర మంత్రి అమిత్ షా తెలి పారు. బిల్లును ఉపసంహరించుకోవాలని విపక్షాలుడిమాండ్ చేస్తున్న సమ యంలో.. కేంద్ర మంత్రిషా ఈ వ్యాఖ్యలు చేశారు. ఐయూఎంఎల్ నేత ఈటీ

## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు



ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు ఇవాళ లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత

## తెలంగాణ శాసనసభ రేపటికి వాయిదా



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ రేపటికి వాయిదా పడింది. పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభను బుధవారానికి వాయిదా వేస్తు న్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనల మధ్యనే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభకు వివరించారు. విరామం అనంతరం ప్రారంభమైన శాసనసభలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. లగచర్ల రైతులను విడుదల చేయాలని, ఈ అంశంపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కానీ స్పీకర్ చర్చకు అనుమతించలేదు. సభ్యుల ఆందోళనల మధ్యనే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులను సంబంధిత మంత్రులు సభలో ప్రవేశపెట్టారు. ఇక ఈ బిల్లులపై ఎలాంటి చర్చ చేపట్టకుండా.. శాసనసభ ఆమోదం తెలిపింది. అయితే లగచర్ల రైతులను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడ

## లగచర్ల ఘటనపై చర్చకు పారిపోతున్న ప్రభుత్వం

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని ఓ ప్రహసనంగా మార్చేసిందని మాజీ మ ంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లా డుతూ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతు నొక్కేందుకు ప్రయత్నించినా ప్రజాక్షేత్రంలో మాత్రం మా గొంతు నొక్కలేరని అ న్నారు. శాసనసభ రూల్ బుక్ ప్రకారం అసెంబ్లీ నడవడం లేదని , లగచర్ల రైతులకు బేడీల వేసిన ఘటనపై రెండు రోజులుగా చర్చకు పట్టు బడుతున్నా చర్చించకుండా ప్రభుత్వం పారిపోతుందని మండిప డ్డారు. లగచర్ల, ఫార్ములా -ఈ ఘటనలపై కాంగ్రెస్‌కు దమ్ముంటే చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. చర్చించే ధైర్యం లేక రేవంత్మొ హం చాటేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ మోసాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. శాసనసభను పదిహేను రోజులు నడిపి, బీఆర్ఎస్ హయాంలో చేసిన ప్రతి పనిని చర్చిద్దామని సూచించారు. రాష్ట్రంలో పోలీస్ పాలన నడుస్తోందని, ప్రభుత్వం అన్నివ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు. కేసులు, అరెస్టులు అంటూ నాలుగు గోడల మధ్య ఉండి రేవంత్ వార్తలు రాయిస్తున్నారని విమర్శించారు.



## విద్యుత్ శాఖ కు రూ.1.25 లక్షలు జరిమానా

### -న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ తీర్పు

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నేలకు ఒరిగిన విద్యుత్ తీగలు తగిలి గేదెలు మృతి రెండు గేదెలు మృత్యువాతకు కారణమైనందుకు గాను ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ విద్యుత్ శాఖ కు రూ.1.25 లక్షలు జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే.. 2020 డిసెంబర్ 20 న మేతకు వెళ్లిన రెండు గేదెలు ప్రమాదవశాత్తు నేలకు ఒరిగిన కరెంటు తీగలు తగిలి మృతి చెందాయి. దీంతో బాధితుడు వినియోగదారుల కోర్టును ఆశ్రయించాడు. కేసును విచారించిన న్యాయమూర్తి విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకే ప్రమాదం జరిగినదని నిర్ధారించాడు. వెటర్నరీ శాఖ కోర్టుకు సమర్పించిన నివేదిక ఆధారంగా రూ.1.15 లక్షలు 12 శాతం వడ్డీతో, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు నష్ట పరిహారంగా గేదెల యజమానికి చెల్లించాలని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారు. కాగా కేసు విచారణలో ఉండగా రూ.80 వేలు విద్యుత్ శాఖ బాధితుడికి చెల్లించడంతో.. మిగిలిన రూ.35 వేలు, మొత్తం రూ.1.15 లక్షలు కు 12 శాతం వడ్డీ నగదు, కోర్టు ఖర్చులకు రూ.10 వేలు చెల్లించాలని తీర్పు లో పేర్కొన్నారు.

## ఆధార్ ఫ్రీ అప్డేట్ కి గడువు ఇంకా ఆరు రోజులే!




ఆధార కార్డు అప్డేట్ కోసం.. 'యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా' పలుమార్లు గడువును పెంచుకుంటూ వస్తూనే ఉంది. కాగా ఇప్పుడు పొడిగించిన గడువు (డిసెంబర్ 14) సమీపిస్తోంది. ఈ లోపు ఏదైనా మార్పులు, చేర్పులు చేయాలనుకునేవారు ఉచితంగా అప్డేట్ చేసుకోవచ్చు.డిసెంబర్ 14 లోపల ఆన్‌లైన్‌లో ఆధార్ అప్‌డేట్ చేసుకుంటే.. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ ఆధార్ సెంటర్‌కు వెళ్లి అప్‌డేట్ చేసుకుంటే మాత్రం.. రూ. 50 అప్లికేషన్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే మరో మారు గడువును పొడిగిస్తారా అనే విషయం మీద ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఆధార్ కార్డు తీసుకుని 10 సంవత్సరాలు పూర్తయిన వారు, ఇప్పటి వరకు స్థాన చలనం చేయకుండా ఉంటే.. లేదా వ్యక్తిగత వివరాలలో ఎలాంటి అప్‌డేట్ అవసరం లేకుంటే.. అలాంటి వారు తప్పకుండా అప్‌డేట్ చేసుకోవాల్సిన అవసరం లేదు. కానీ బయోమెట్రిక్, ఫోటో వంటివి అప్డేట్ చేసుకోవడం ఉత్తమం. దీని వల్ల మోసాలను నివారించవచ్చు.

### ఆన్‌లైన్‌లో ఆధార్ అప్‌డేట్ చేసుకోవడం ఎలా?

మైఆధార్ పోర్టల్ ఓపెన్ చేయండి.లాగిన్ బటన్ మీద క్లిక్ చేసి.. మీ 16 అంకెల ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి, దానికింద క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాలి.నెంబర్, క్యాప్చా ఎంటర్ చేసిన తరువాత లాగిన్ విత్ ఓటీపీ మీద క్లిక్ చేయాలి.రిజిస్టర్ మొబైల్ నెంబర్కు వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి.అక్కడే డాక్యుమెంట్స్ అప్డేట్, అడ్రస్ అప్డేట్ వంటివన్నీ కనిపిస్తాయి.మీరు ఏదైనా అప్డేట్ చేయాలనుకుంటున్నారో దానిపైన క్లిక్ చేసి అప్డేట్ చేసుకోవచ్చు. అయితే దీనికి అవసరమైన డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.అవసరమైనవన్నీ అప్డేట్ చేసుకున్న తరువాత మీరు సర్వీస్ రిక్వెస్ట్ నంబర్ పొందుతారు. దీని ద్వారా డాక్యుమెంట్ అప్‌డేట్‌ను ట్రాక్ చేయవచ్చు.ఆధార్ కార్డును అప్డేట్ చేయడానికి.. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, పాన్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఏదైనా డాక్యుమెంట్స్ అవసరం.

# చిన్నారుల్లో సైబర్ బానిసత్వం

- స్మార్ట్ ఫోన్‌ల వినియోగంతో ఆందోళనకర పరిస్థితులు..
- తల్లిదండ్రులు మేలుకోవాలంటున్న సైబర్ నిపుణులు....



ఈ రోజుల్లో చాలామందికి నిద్ర లేవగానే.. పడుకునే ముందు స్మార్ట్ఫోన్ 'చూడటం అలవాటైపోయింది. మాట్లాడటానికి, డబ్బు లావాదేవీలకు, ప్రయాణాలకు, వినోదానికి, కాలక్షేపానికి,, ఇలా ప్రతి అంశంతో సెల్ ఫోన్ ముడిపడిపోయింది. ఒక ఇంట్లో వృద్ధుల దగ్గర నుంచి పసిపిల్లల వరకు అందరి వేళ్లు టచ్ స్క్రీన్పైనే ఉంటున్నాయి. ఈ పరికరం సాంకేతిక తను దగ్గర చేస్తూనే.. సైబర్ వ్యసనాన్నీ పెంచేస్తోంది. ముఖ్యంగా చిన్నారులను ప్రమాదపుటంచుల్లోకి నెట్టేస్తోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పలు సర్వేలు సైతం ఇదే అంశాన్ని ఉటంకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సైబర్ వ్యసనం నుంచి విముక్తి కలిగించడంపై తెలంగాణ మహిళా భద్రతా విభాగం ప్రచారం చేస్తోంది. 60శాతం మంది పిల్లల్లో అదే మనస్తత్వం. సైబర్ బానిసత్వం కారణంగా పిల్లలకు కలిగే అనర్థాలను బహిరంగపరచాలన్న ఉద్దేశంతో ఓ స్మార్ట్ పేరెంట్ సొల్యూషన్ కంపెనీ ఇటీవ ల మెట్రో నగరాల్లో వెయ్యి మంది తల్లిదండ్రులను సర్వే చేసింది.ప్రధానంగా తగినంత నిద్ర లేకపోవడం, శారీరక శ్రమ తగ్గడం, సామాజిక అంతరాలు ఏర్పడటం, చదువులో వెనుకబడటం లాంటి అనర్థాలు కలుగుతున్నట్లు గుర్తించింది..5-16 ఏళ్ల వయసున్న వెయ్యి మంది పిల్లల్లో 60% మంది సైబర్ బానిస మనస్తత్వం కలిగి డిజిటల్ ఎడిక్షన్తో బాధపడుతున్నారు. ఆన్లైన్ కంటెంట్ వినియోగం నుంచి తమ పిల్లలను ఎలా మాన్పించాలనే అంశంలో 85% మంది తల్లిదండ్రులకు సరైన అవగా హన ఉండటం లేదు... ఈ విషయంలో వారంతా తమ నిస్సహాయతను వ్యక్తం చేశారు. 70-80% మంది పిల్లల్లో స్క్రీన్ టైం మోతాదుకు మించి ఉంటోంది. ఆన్ లైన్ గేమ్ లు ఆడటంతోపాటు సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. స్మార్ట్ఫో ఫోన్ ల లో'పేరెంటల్ కంట్రోల్ ఫీచర్ ద్వారా పిల్లల స్క్రీన్టైంను నియంత్రించే అవకాశమున్నా 10% మంది తల్లిదండ్రులే దీనిని వినియో గిస్తున్నారు.

**ఇవీ సంకేతాలు..**డిజిటల్ పరికరాలు, ఆన్లైన్ కార్యకలాపాల వినియోగం పెరగడాన్ని సైబర్ వ్యసనంగా చెబుతారు... ఇది ఆన్లైన్ ప్రవర్తనపై నియంత్రణ కోల్పోవడానికి దారి తీస్తుంది. అలాగే జీవితంలోని పలు అంశాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఆన్లైన్లో ఎక్కువ సమయం గడుపుతూ వ్యక్తిగత బాధ్యతలను విస్మరించడం సైబర్ వ్యసనానికి ప్రాథమిక సంకేతం. స్మార్ట్ఫోన్, ఇంటర్నెట్లను దూరం చేస్తే చిరాకు పడటం, మొండిగా ప్రవర్తించడం చేస్తుంటారు. ఇంట్లో వారితో కంటే ఆన్ లైన్ స్నేహితులతో మాట్లాడటానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. శారీరక ఆరోగ్యం పైనా దీని ప్రభావం ఉంటుంది. బరువు పెరగడం, శారీరక దృఢత్వాన్ని కోల్పో వడంతోపాటు నిశ్చల జీవనశైలికి అలవాటయ్యే ప్రమాదముంది.

**నియంత్రించడానికి వ్యూహాలు..**ఆఫ్లైన్ కార్యకలా పాలకు ప్రోత్సాహం: పిల్లలు క్రీడలు, వ్యాయామ కార్యకలాపాల్లో పాల్గొనేలా చేయాలి. సామాజిక కార్య క్రమాల్లో నిమగ్నమయ్యేలా ప్రోత్సహించాలి. చిత్రలే ఖనం, పుస్తక పఠనం లాంటి ఆసక్తులను పెంపొందించాలి.డిజిటల్ డిటాక్స్ సాధనః డిజిటల్ పరికరాల నుంచి ఒకేసారి దూరం చేయకుండా క్రమేపీ విరామ సమయాన్ని పెంచుతూ వెళ్లాలి.సహాయ నెట్వర్క్ నిర్మాణం: కుటుంబసభ్యులతో, స్నేహితులతో తరచూ బహిరంగ సంభాషణ లకు అవకాశం కల్పించాలి. ఆరోగ్య కరమైన డిజిటల్ జీవనశై లిని ఏర్పాటు చేసుకునే వ్యూహాలను రూపొందించాలి. పేరెంట్ కంట్రోల్ ఫీచర్ల వినియోగం: ఈరోజుల్లో పిల్ల లకు డిజిటల్ విజ్ఞానం కావాల్సిందే. కానీ దానికి బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందుకు చిన్నారుల స్మార్ట్ఫోన్లలో పేరెంట్ కంట్రోల్ పీచర్లను వినియోగించాలి. దీని ద్వారా ఫోన్ వినియోగ సమయ నియంత్రణ, హానికర యాప్లు, వెబ్సైట్లు తెరవకుండా చేయడంతోపాటు వారు ఫోన్లో ఏం చూశారో తెలుసుకోవచ్చు.

**: నరేష్ చాగంటి - ఎడిటర్**

# సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసులు

### సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ : సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలన్నారు. పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆయన నోటీసుల్లో ఆదేశించారు. పుష్ప-2 మూవీ ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ప్రీమియర్ షోకు హీరో అల్లు అర్జున్ రాగా.. ఆయనను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగ్గా.. ఓ మహిళ మృతి చెందింది. ఆమె తనయుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఇదిలా ఉండగా..



తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ బాలుడు శ్రీతేజ్‌ను కిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ శాఖ హెల్త్ సెక్రటరీ క్రిస్టినాతో కలిసి సీపీ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. డిసెంబర్ 4న పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాటలో శ్రీతేజ్ గాయపడ్డాడు. అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షోకురాత్రి 9:30 గంటకు సంధ్య థియేటర్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో చాలామంది అభిమానులు థియేటర్‌లోకి దూసుకువచ్చారు. భాస్కర్ అనే వ్యక్తి, అతని రేవతి, కొడుకు శ్రీతేజ్ ఉన్నారు. హీరో అల్లు అర్జున్ వస్తున్నాడని తెలిసి అభిమానులంతా తోసుకురాగా.. శ్రీతేజ్ పరుగెత్తాడు. బాలుడిని పట్టుకునేందుకు తల్లి రేవతి వెళ్లింది.అదే సమయంలో శ్రీతేజ్ కిందపడగా అభిమానులంతా తొక్కుకుంటూ వెళ్లిపోయారు. శ్రీతేజ్‌ను కాపాడుకునే రేవతి ప్రయత్నించింది. ఇద్దరూ ప్రేక్షకుల కాళ్లకింద నలిగిపోయారు. అరుపులు, కేకలు విని పోలీసులు అందరినీ చెదరగొట్టారు. రేవతి స్పృహ తప్పగా.. శ్రీతేజ్‌కు సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఇద్దరినీ డీడీ హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే రేవతి చనిపోయింది. బాలుడిని కిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతున్నాడు. ఈ వ్యవహారంలో పోలీసులు థియేటర్ యాజమాన్యంతో పాటు హీరో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేశారు. బన్నీతో పాటు పలువురిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌కు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.




## సమాచార హక్కు చట్టంలోని ముఖ్యమైన కొన్ని సెక్షన్లు,దరఖాస్తు, అప్పీలు

# నష్టపరిహారం ఇతరములపై అవగాహన

ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు.సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళి నా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 13 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టాన్ని భారత దేశమంతటా అమలులోకి తెచ్చింది. దీనిని ఉపయోగించు కొని, ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి,పౌర సమాచార అధికారి,అప్పిలేట్ అధికారుల పేర్లు,వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచాలి. సమాచార హక్కు చట్టంలో మొత్తం 6 అధ్యాయాలు, 31సెక్షన్లు ఉన్నాయి.సమాచార దరఖాస్తు చట్టం అప్లికే షన్,సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు చిరునామాతో కలిపి, 500 పదాలకు మించి వుండరాదు. అయితే అప్లికేషనుకు అను బంధం వుంటే అది లెక్కలోకిరాదు. అయినాకానీ,పదాల పరిమితి పెరిగిందనే కారణంతో ఎవరి దరఖాస్తును తిరస్కరించడానికి వీల్లేదు.సమాచార దరఖాస్తు దారునికి వయసు,విద్య,స్థానికత అవసరం లేదు. అడుగుతున్న సమాచారాన్ని ఎందుకు అని అడిగే హక్కు పౌర సమాచార అధికారికి లేదు. సెక్షన్6(2) ప్రకారం సమాచారం ఎందుకో చెప్పనక్కరలేదు.

### సమాచారం తీసుకోవడానికి ఏ భాషను ఉపయోగించాలి?.

మీకు కావలసిన సమాచారాన్ని ఇంగ్లీషు / హిందీ / స్థానిక భాషలలో అడగొచ్చు. దరఖాస్తును పంపుతున్న ప్రాంతంలోని అధికార భాషగా గుర్తించిన ప్రాంతీయ భాషలో అడగొచ్చు.

### సహచట్ట దరఖాస్తును నింపడానికి ఏదైనా ఖచ్చితమైన నమూనా వుందా?.

సమాచారాన్ని కోరుతూ దాఖలు చేసుకునే దరఖాస్తు ఫారానికి ప్రత్యేకమైన ఫార్మెట్ ఏమీ లేదు.తెల్లటి పేపరు మీద కావలసిన సమాచార వ్రాసి అడగవచ్చు.కానీ దరఖాస్తు దారుడు ఈ క్రింది వివరాలు రాయాల్సి వుంటుంది. 1.దరఖాస్తు తేది, 2.సంబంధిత పౌర సమాచార అధికారి చిరునామా, 3.దరఖాస్తుదారుని చిరునామా, 4.కోరదల్చుకున్న సమాచారం (స్పష్టత కోసం నంబర్లవారీగా కానీ,టేబుల్ రూపంలో గానీ వుంటే మంచిది. దానికి ప్రతిస్పందనలు కూడా అదే రూపంలో ఉంటాయి.)

### దరఖాస్తు బదిలీ.

మీరు కోరిన సమాచారం సంబంధిత కార్యాలయ అధికారి పరిధి కిందకు రాని యెడల పిఐఒ / సంబంధిత అధికారి సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6 (3) ప్రకారం 5 రోజుల్లో బదిలీ చేయాలి. మీరు కోరిన సమాచారం మా పరిదిలోకిని రాదు అని దరఖాస్తుదారునికి దరఖాస్తును వెనుకకు పంపరాదు. బదిలీ విషయం కూడా దరఖాస్తుదారుడికి తెలియజేయాలి. సంబంధిత అధికారి దరఖాస్తు దారుడు కోరిన సమాచారం కోరిన విధంగా అందించాలి.

### దరఖాస్తు రుసుము.

నగదు రూపంలో చెల్లించొచ్చు. ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు (లేదా) డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించొచ్చు. కోర్టు ఫీ స్టాంపు రూపంలో కూడా చెల్లించొచ్చు. (కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు కోర్టు ఫీ స్టాంపులు చెల్లుబాటు కాదు). బ్యాంకర్స్ చెక్కురూ పంలో మాత్రమే దరఖాస్తు రుసుమును ఎకౌంట్ అధికారి పేరిట పంపించాలి. కోరిన సమాచారాన్ని బట్టి వాటి ప్రింటౌట్స్ కి పేజీకి రూ.2/- చొప్పున చెల్లించాలి. అదనపు చార్జీలు ఎవైన ఉంటే, ఆఫీసరు తన జవాబులో తెలియజేస్తారు. మీరు కోరిన గడువు (జాప్యం చేసి 48 గంటలు /30 రోజులలోపు సమాచారాన్ని ఇవ్వకపోతే) దాటినాకా సమాచారం ఇచ్చే పౌర సమాచార అధికారి గారికి దరఖాస్తుదారుడి నుంచి ఎలాంటి ఫీజును వసూలు చేసే అవకాశం ఉండదు. పూర్తి ఉచితంగా సమాచారాన్ని ఇవ్వాల్సి వుంటుంది. గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తు రుసుము ఉచితం. మండల స్థాయిలో రూ5/- జిల్లా, రాష్ట్ర, కేంద్రస్థాయిలో రూ.10 చెల్లించాలి. కోర్టుకు పెట్టుకున్న దరఖాస్తు రుసుము రూ 25/-గా నిర్ణయించడం జరిగింది. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(5) ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి దరఖాస్తు రుసుము ఉచితం. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(3) ప్రకారం దరఖాస్తు రుసుమును నగదు లేదా ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ చెక్కు లేదా డీడీ లేదా చలానా లేదా నగదు రూపంలో చెల్లించవచ్చు.

### సమాచారం ఇచ్చేందుకు గడువు.

1.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 6 (1) ప్రకారం కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారి 30 రోజుల వ్యవధిలో ఇవ్వాలి. 2.సమాచార చట్టం సెక్షన్ 7 (1) ప్రకారం అడిగిన సమాచారం వ్యక్తి ప్రాణానికి, వ్యక్తిగత స్వేచ్ఛకు (లైఫ్ అండ్ లిబర్టీ కి) సంబందించిన అంశం అయితే దరఖాస్తు సంబంధిత అధికారికి ముట్టిన సమయం నుంచి 48 గంటలలోపు సమాచారం అందించాలి. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7 (6) ప్రకారం 30 రోజుల వ్యవధి దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాలి.

### రికార్డులు తనిఖీ.

సెక్షన్ 2(j)(1) ప్రకారం పనులను, పత్రాలను తనిఖీ చేసే హక్కు అధికారం ఉంది. (మొదటి గంటకు ఉచితం. తర్వాత ప్రతి గంటకు రూ5/- చెల్లించాలి).

### సమాచారం కోసం అప్పీలు.

పౌర సమాచార అధికారి గారు నిర్దేశించిన గడువులోగా ఏ విషయాన్ని తెలియజేయకపోతే సమాచారం ఇవ్వడానికి తిరస్కరించినట్లుగానే భావించాలి. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 19(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయ ఉన్నత అధికారికి మొద ట అప్పీలును చేయాలి. అప్పుడు సంబంధిత అధికారి 30 - 45 రోజుల్లోగా సమాచారం ఇవ్వాలి. సెక్షన్ 19(3) ప్రకారం 90 రోజుల వ్యవధిలో రెండవ అప్పీలు చేసుకొనవచ్చు. సెక్షన్18(1) ప్రకారం కేంద్ర / రాష్ట్ర కమీషన్లకు అప్పీల్ చేయాలి. తదుపరి గడువును సమాచార కమీషన్ నిర్ణయిస్తుంది. మీరు సమాచారం కొరకు దరఖాస్తు ప్రజా సమాచార అధికారి గారికి దరఖాస్తు చేసుకొని ఉంటే మీ దరఖాస్తు స్వీకరించకుండా తిరస్కరిస్తే మీరు సమాచార హక్కు చట్టం కేంద్ర/కేంద్ర కమీషనర్లకు అప్పీల్ చేసుకొనవచ్చు.

### సమాచారం ఇవ్వని అధికారులకు జరిమానా,శిక్షలు.

దరఖాస్తు తీసుకోవడానికి నిరాకరించినా, దరఖాస్తు రుసుము ఎక్కువగా కోరినా, అసంపూర్తి, తప్పుడు సమాచారం ఇచ్చినా, కోరిన సమాచారాన్ని ధ్వంసం చేసినా, ఇవ్వడాన్ని అడ్డుకున్నా సమాచార హక్కు చట్టం ప్రకారం నేరాలుగా పరిగణిస్తారు. వీటికి పాల్పడిన ప్రజా సమాచార అధికారికి సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25000 జరిమానా విధిస్తారు. తరచూ ఈ చట్టం ఉల్లంఘనకు పాల్పడే అధికారులపై సెక్షన్ 20(2) ప్రకారం క్రమశిక్షణ చర్యలు చేపడతారు. సమాచారం కోరిన సమయంలో మీ దరఖాస్తుకు ఏమైనా ఆర్థిక పరమైన నష్టాలు వచ్చి ఉంటే సెక్షన్-19(8)(ఎ) ప్రకారం ధరాఖాస్తుదారు తనకు కలిగిన ఆర్థికపరమైన కష్టనష్టాల పై కమీషన్ కు ఆధారాలు సమర్పించాలి. సక్రమంగా ఉంటే నష్టపరిహారం మంజూరు చేయాలి.

### స్వచ్ఛంద వెల్లడి సమాచారం.

సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన విధులు, బాధ్యతలు, విధి నిర్వహణలో పాటించే సూత్రాలు, జవాబుదారీతనం, ఉద్యోగుల వివరాలు, వారి జీతభత్యాలు, బడ్జెట్ కేటాయింపు, రికార్డుల పట్టికలు, రాయితీల వివరాలు, ప్రజా సమాచార అధికారి వివరాలు, సలహా సంఘాల సమాచారాన్ని కార్యాలయ నోటీసు బోర్డుల్లో స్వచ్ఛందంగా ఉంచాలి, వెల్లడించాలి.

### ప్రతి పేజీకి దరఖాస్తు దారుడు ఎంత చెల్లించాలి.

జి.ఒ.ఎం.ఎస్. నెం.454 ప్రకారం సమాచారాన్ని పొందేందుకు A3 లేక A4 కాగితానికి రూ.2, ఫ్లాపీకి రూ.50, సీడీకి రూ.100, డీవీడీకి రూ.200 చెల్లించాలి.

### దరఖాస్తుదారుల మీద చర్యలు చేపట్టరాదు.

సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం దరఖాస్తుదారుడిపై ఎలాంటి దావాలు, న్యాయవిచారణ, చట్టపరమైన చర్యలు తీసుకోరాదు.

### గడువులోగా సమాచారం ఇవ్వకుంటే పరిహారం.

నిర్ణీత గడువులోగా సమాచారం లభించనప్పుడు సమాచార కమీషన్‌కు వెళ్లాల్సి వస్తే, సమాచార చట్టంలోని సెక్షన్ 19(8)(బి) ప్రకారం పరిహారం పొందవచ్చు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం సమాచార కమీషన్ జారీ చేసిన ఆదేశాలపై దావాను వేయరాదు. ఇతర విచారణను ఏ న్యాయస్థానాలు చేపట్టరాదు, ప్రశ్నించకూడదు.

### సమాచార హక్కు చట్టం ప్రచార బాధ్యతలు ప్రభుత్వాలవే.

సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం దీని ప్రయోజనాలను ప్రజలకు అందించి, వారిలో అవగాహన కల్పించే బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి.

### ఆన్లైన్ దరఖాస్తు ఉందా?.

కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 'ఆన్‌లైన్ అప్లికేషన్ పోర్టల్'ను 2013 ఆగస్టు 21న ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా 82 కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు సమాచారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

### కోర్టుకు ఎలాంటి పరిస్థితుల్లో వెళ్ళవచ్చు?

సమాచార హక్కు చట్టం సెక్షన్ 20(2) ప్రకారం క్రమశిక్షణ చర్యలకు సిపారసు, గడువులోగా సమాచారం ఇవ్వకపోతే వినియో గదారుల ఫోరమ్స్ / కోర్టులకు వెళ్ళవచ్చు. పౌర సమాచార అధికారి (పి.ఐ.ఒ) తప్పుడు సమాచారం ఇస్తే రాష్ట్ర కమీషనర్ కు ఫిర్యాదు చేయొచ్చు. లేదా డైరెక్టుగా న్యాయస్థానానికి వెళ్ళవచ్చు. సమాచార కమీషన్లు సమాచారం ఇవ్వమని ఆదేశించినా సమాచారం ఇవ్వకుండా ఉంటే హైకోర్టు / సుప్రీం కోర్టులకు వెళ్ళవచ్చు.స.హ.చట్టం క్రింద చేసిన దరఖాస్తును వెనుకకు తీసుకోమని బెదిరించిన, వేధించిన కలెక్టరు / ఎస్పీ గారికి పిర్యాదు చేయవచ్చు. ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరే వ్యక్తులకు బెదిరింపులు, వేధింపులు ఎదురైనప్పుడు వారికి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం సమాచార హక్కు కార్యకర్తల పరిరక్షణ బిల్లు (విజిల్ బ్లోయర్స్)ను తీసుకువచ్చింది. దీన్ని రాష్ట్రపతి 2014 మే 9 వ తేదీన ఆమోదించగా, 2014 మే 12 వ తేదీన అమలులోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్ర పభుత్వాల పాలనకు పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి ఇది ఉద్దేశించింది.రెండు ప్రభుత్వాల పని తీరకి చెందిన సమాచారం దేశ ప్రజలందరికి అందు బాటులో ఉంచడానికి ఇది కృషి చేస్తుంది.సమాచార హక్కు కార్యకర్తల గోప్య తను నిర్లక్ష్యంగా (లేదా) ఉద్దేశ పూర్వకంగా బయటపెట్టే అధి కారులకు మూడేళ్ల జైలు శిక్ష (లేదా) రూ.50,000 జరిమానా విధిస్తారు.

**నరేష్ చాగంటి ఎడిటర్**
**సామజిక కార్యకర్త & సామాజిక విశ్లేషకులు**
**హక్కుల పరిక్షణకై ఉద్యమ కర్త.**

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ ఈఓ సమీక్ష

ఆంధ్రప్రదేశ్ హ్యూమన్‌రైట్స్ టుడే

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో వచ్చే ఏడాది జనవరి 10 నుండి 19వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం టీటీడీ ఈవో జె.శ్యామలరావు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్యతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లపై అన్ని విభాగాల అధిపతులతో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ తీసుకున్న ముఖ్య నిర్ణయాలు. 23న ఉదయం 11 గంటలకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్ లైన్‌లో విడుదల. 24న ఉదయం 11 గంటలకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 10 రోజుల ఎస్ఈడీ టికెట్లు ఆన్ లైన్ లో విడుదల. జనవరి 10 నుండి 19 వరకు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలు సంబంధించి తిరుపతిలో 8 కేంద్రాలు, తిరుమలలో ఒక కేంద్రంలో ఎస్-ఎస్ డి టోకెన్లు కేటాయింపు. తిరుపతిలో ఎం.ఆర్.పల్లి, జీవకోన, రామా నాయుడు స్కూల్, రామచంద్ర పుష్కరిణీ, ఇందిరా మైదానం, శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్, తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో టోకెన్ల కేటాయింపు. టోకెన్ జారీ కేంద్రాలు వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సీఈకి ఆదేశం. టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి. టోకెన్ లేని భక్తులు తిరుమలకు రావచ్చు. కానీ దర్శన క్యూ లైన్లలోకి అనుమతించరు. వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం 4.45 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభం. వైకుంఠ ఏకాదశి రోజున అధిక రద్దీ కారణంగా ఆలయంలో వేదాశీర్వచనం రద్దు. వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం 9 నుండి 11 గంటలు వరకు స్వర్ణ రథం. వైకుంఠ ద్వాదశి రోజున ఉదయం 5.30 నుండి 6.30 వరకు శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన సదుపాయం ఉండదు. వైకుంఠ ఏకాదశి రోజున టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది సమన్వయంతో తిరుమలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచన. ఉదయం 6 నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేయాలని కేటరింగ్ అధికారులకు ఆదేశం. టీ, కాఫీ, పాలు, ఉప్మా, చక్కెర పొంగలి, పొంగలి పంపిణీ. లడ్డూ ప్రసాదం కోసం భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా ప్రతిరోజూ అందుబాటులో 3.50 లక్షల లడ్డూలు. అదనంగా 3.50 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచుకోవాలని ఆదేశం. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్ అన్ని విభాగాల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ కేసులో ఊహించని ట్విస్ట్



హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అరెస్టైన పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ బెయిల్ మీద విడుదలై బయటకు వచ్చారు. ఆయన్ను టాలీవుడ్ ప్రముఖులంతా వచ్చి పరామర్శించారు. రానా నుంచి విజయ్ దేవరకొండ దాకా, దిల్ రాజు నుంచి నాగవంశీ వరకు స్టార్లంతా బన్నీ ఇంటికి క్యూ కట్టారు. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వెళ్లారు ఐకాన్ స్టార్. ఈ కేసులో తదుపరి ఏం జరుగుతుందోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు పోలీసులు. నేరుగా అక్కడికే..సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో హైదరాబాద్ పోలీసులు మరో ట్విస్ట్ ఇచ్చారు. హీరో అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీం కోర్టుకు వెళ్లనున్నారు పోలీసులు. ఈ కేసులో క్వాష్ పిటిషన్‌పై వాదనల్లోనే బన్నీకి బెయిల్ ఇచ్చింది తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్. దీంతో ఆయన జైలు నుంచి విడుదలై ఇంటికి వెళ్లిపోయారు. అయితే ఆయన బెయిల్ రద్దు కోసం నేరుగా సుప్రీం కోర్టుకు వెళ్లనున్నారు హైదరాబాద్ పోలీసులు. దీంతో అల్లు అర్జున్ నెక్స్ట్ ఎలాంటి స్టెప్ వేస్తారనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది..

# జమిలి బిల్లు జేపీసీకి పంపేందుకు కేంద్రం సిద్ధం

న్యూఢిల్లీ హ్యూమన్‌రైట్స్ టుడే



జమిలి ఎన్నికల బిల్లును జేపీసీకి పంపేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. పార్లమెంట్‌లో విపక్ష సభ్యుల నుంచి బిల్లుపై వ్యతిరేకత రావడంతో దీన్ని జేపీసీకి పంపిస్తామని చెప్పారు. ప్రధాని సైతం జేపీసీలో బిల్లుపై విస్తృత చర్చ జరగాలని సూచించారని పేర్కొన్నారు. సంయుక్త పార్లమెంట్ స్థాయీ సంఘం నివేదిక తర్వాత బిల్లును మళ్లీ తెస్తామని స్పష్టం చేశారు.

# విపక్షాల ఆందోళనల మధ్య మూడు కీలక బిల్లులకు ఆమోదం



హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే

విపక్షాల నిరసనల మధ్య తెలంగాణ శాసనసభ సమావేశాలు కొనసాగుతున్నాయి. లగచర్లకు రైతులకు బేడీల అంశంపై చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. బీఆర్ఎస్, బీజేపీలు వాయిదా తీర్మానాల కోసం డిమాండ్ చేశాయి. మరో వైపు బీఆర్ఎస్, బీజేపీ శాసనసభ్యుల నిరసన మధ్య మూడు కీలక బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లును మంత్రి కొండా సురేఖ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. వెంటనే సభ ఆమోదం తెలిపింది. తెలంగాణ యూనివర్సిటీ సవరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. దీనికి కూడా ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదం లభించింది. జీఎస్టీ సవరణ బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్య ఈ మూడు బిల్లులను సభ ఆమోదించింది. అనంతరం టూరిజం పాలసీపై స్వల్పకాలిక చర్చ తర్వాత సభ బుధవారానికి వాయిదా పడింది.

# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు

- మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే




బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు. కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కు తారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు. అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు. దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు. జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని కారు పార్టీ నేతలు పేర్కొన్నారు. కాగా ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది. ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు.. నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది.. ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది.. సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు. అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు.

# మనోజ్‌కు తల్లి షాక్...పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో సంచలన విషయాలు

హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే



మంచు మోహన్ బాబు కుటుంబంలో తలెత్తిన గొడవ రోజుకో మలుపు తీసుకుంటోంది. మొన్నటిదాకా మోహన్ బాబు, విష్ణు, మనోజ్.. పరస్పరం ఫిర్యాదులు చేసుకోగా.. ఈ వివాదంపై తాజాగా మోహన్ బాబు భార్య నిర్మలా దేవి స్పందించారు. పహాడి షరీఫ్ పోలీసులకు ఆమె రాసిన లేఖలో షాకింగ్ విషయాలను ప్రస్తావించారు. దీంతో ప్రస్తుతం ఈ లేఖ టాలీవుడ్‌లో సంచలనం సృష్టిస్తోంది. అసలు ఆమె పోలీసులకు రాసిన లేఖలో ఏం ప్రస్తావించారో తెలుసుకుందాం.. మంచు నిర్మల మోహన్ బాబు పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్.. ఆమె మాటల్లోనే... "పహాడి షరీఫ్ పోలీస్‌కి, నమస్కరించి వ్రాయునది ఏమనగా.. నేను అనగా, మంచు నిర్మలా మోహన్ బాబు, భర్త. మంచు మోహన్ బాబు, వయసు: 64 సం.లు, నివాసం: జల్పల్లిలోని మంచుటౌన్లో ఉంటున్నాను.. డిసెంబరు 14వ తేదీన నా పుట్టిన రోజు సందర్భంగా నా పెద్ద కుమారుడు అయిన విష్ణు మంచు జల్పల్లి ఇంటికి వచ్చి కేకు తీసుకొచ్చి సెలబ్రేట్ చేశాడు. దీనికి నా చిన్న కుమారుడైన మనోజ్.. ఇంటికి వచ్చిన విష్ణు ఫుటేజ్ బయట పెట్టి, దాన్ని విష్ణు గొడవ చేసినట్టు లేనిపోని అభాండాలు వేసి పోలీస్ కంప్లయింట్ ఇచ్చినట్టు తెలిసింది. నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, నా పుట్టినరోజు సందర్భంగా విష్ణు కేక్ తీసుకుని ఇంటికి వచ్చాడు. అలాగే తన రూములో ఉన్న సామాన్లు తీసుకున్నాడు. ఉన్న కొద్దిసేపు నాతోటి ఉండి కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేశాడు. నా చిన్న కొడుకైన మనోజ్‌కు ఈ ఇంట్లో ఎంత హక్కు ఉందో, అలాగే నా పెద్ద కొడుకు అయిన విష్ణుకి కూడా అంతే హక్కు ఉంది. నా పెద్ద కొడుకు అయిన విష్ణు దౌర్జన్యం చేయడం కానీ, మనుషులతో ఇంట్లోకి వచ్చి గొడవ చేయడం కానీ చేయలేదు. మనోజ్ ఇచ్చిన కంప్లయింట్‌లో నిజం లేదు. ఈ ఇంట్లో పని చేస్తున్న వాళ్ళు కూడా 'మేమిక్కడ పని చేయలేమని'.. వాళ్ళే మానేశారు. ఇందులో విష్ణు ప్రమేయం ఎంత మాత్రం లేదు. విష్ణు మా జల్పల్లి ఇంటికి వచ్చాడు. నా పుట్టిన రోజు సెలబ్రేట్ చేశాడు. విష్ణు గదిలో ఉన్న తన సామాన్లు తీసుకుని వెళ్ళిపోయాడు.. అంతకు మించి ఇక్కడ జరిగింది ఏమీ లేదని మీకు తెలియజేయుచున్నాను అంటూ మంచు నిర్మల మోహన్ బాబు పోలీసులకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# జేపీసీకి జమిలి బిల్లు...లోక్ సభలో ఓటింగ్

న్యూఢిల్లీ హ్యూమన్‌రైట్స్ టుడే




ఈ రాజ్యాంగ (129వ సవరణ) జమిలి సవరణ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనుంది. అయితే బీజేపీ అతిపెద్ద పార్టీ కావడంతో.. ఈ జేపీసీకి బీజేపీ ఎంపీనే అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. అలాగే ఈ కమిటీలో సభ్యులుగా అత్యధికంగా బీజేపీ సభ్యులే ఉండనున్నారు. ఈ కమిటీ పదవి కాలం 90 రోజులు ఉంటుంది. దీనిని పొడిగించే అవకాశముంది. ఈ బిల్లు లోక్ సభలో ప్రవేశపెట్టిన అనంతరం ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆయా పార్టీలకు చెందిన ఎంపీలు ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలి లేకుంటే జేపీసీకి పంపాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లును వెంటనే ఉప సంహరించుకోవాలని ఎంపీ తివారీ డిమాండ్ చేశారు. ఇది నియంతృత్వానికి మార్గమని ఎంపీ యాదవ్ అభివర్ణించారు. రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని దెబ్బతీస్తుందని ఎంపీ బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇక బీజేపీ మిత్ర పక్షాలు.. ఏపీ సీఎం చంద్రబాబు సారథ్యంలోని టీడీపీ, మహారాష్ట్రలోని డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గం ఈ బిల్లుకు మద్దతు ప్రకటించాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ సైతం ఈ బిల్లుకు మద్దతు తెలపడం గమనార్హం. దేశవ్యాప్తంగా ఒకే సారి ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం ఉదయం లోక్ సభలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టే ముందు మంగళశారం లోక్ సభలో అధికార బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఆ క్రమంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. ప్రతి పక్షలు సహేతుకమైన వాదన చేయడం లేదన్నారు. ఇక ప్రతిపక్షం అయితే ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి ఉద్దేశించబడిందని వ్యాఖ్యానించింది. ఒకే దేశం, ఒక ఎన్నిక ప్రతిపాదనను అమలు చేయడానికి సంబంధించిన రెండు సవరణల బిల్లులను గత వారం కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

# వన్ నేషన్..వన్ ఎలక్షన్ రాష్ట్ర ప్రభుత్వాలు పడిపోతే మళ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ హ్యూమన్‌రైట్స్ టుడే

కేంద్రం ప్రభుత్వం లోక్ సభలో జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టింది. వన్ నేషన్ -వన్ ఎలక్షన్ పేరుతో 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ అర్జున్ రామ్ మేఘ్వాల్ 2024 డిసెంబర్ 17వ తేదీన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్ సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొంది చట్టరూపం దాలిస్తే.. దేశ ఎన్నికల విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ప్రస్తుతం రాజ్యాంగం ప్రకారం.. ఏదైనా ఒక రాష్ట్ర అసెంబ్లీ రద్దు అయితే తిరిగి ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఐదేళ్ల పాటు అధికారంలో ఉంటుంది. కానీ జమిలి ఎన్నికల చట్ట ప్రకారం.. ఏదైనా ఒక రాష్ట్ర అసెంబ్లీ రెండు సంవత్సరాలకు రద్దు అయితే.. ఆ రాష్ట్రంలో తిరిగి మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తారు. కానీ అధికారంలోకి వచ్చిన పార్టీ ఐదేళ్లు కాకుండా.. మిగిలిన మూడు సంవత్సరాలు మాత్రమే పవర్‌లో ఉంటుంది. అనంతరం లోక్ సభ ఎన్నికలతో పాటు ఆ రాష్ట్ర అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వం ఐదేళ్ల పాటు అధికారంలో కొనసాగవచ్చు. దేశంలో ఎన్నికల సంస్కరణల్లో భాగంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ జమిలీ ఎన్నికల విధానానికి సిద్ధమైంది. దేశంలో పార్లమెంట్, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడమే జమిలి ఎన్నికల బిల్లు ఉద్దేశం. ఇందులో భాగంగా జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది మోడీ సర్కార్. రామ్ నాథ్ కోవింద్ కమిటీ జమిలి ఎన్నికల విధానంపై లోతుగా అధ్యాయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి ఒక రిపోర్టు సమర్పించింది. ఈ నివేదికకు సెంట్రల్ గవర్నమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను గత వారమే కేంద్ర కేబినేట్ ఆమోదించింది. రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు కేంద్రపాలిత చట్టాల సవరణ బిల్లు-2024ను రెడీ చేసి తాజాగా లోక్ సభలో ప్రవేశ పెట్టింది కేంద్రం. ఈ బిల్లుల సారాంశమేమిటంటే.. ఢిల్లీ, జమ్మూకశ్మీర్, పాండిచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించినది ఒకటి. ఏదైన అసెంబ్లీకి ఎన్నికలను లోక్ సభతో పాటు నిర్వహించలేకపోతే.. ఆతర్వాత వాటిని జరిపే వీలు జమిలి ఎన్నికల బిల్లులో ఉంది. దీనిపై రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేయాలి. ఏదైన ఒక అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించలేమని ఎన్నికల సంఘం అభిప్రాయపడినప్పుడు..

వాటిని తర్వాత నిర్వహిస్తామని రాష్ట్రపతికి సిఫార్సు చేసే అవకాశం 129వ రాజ్యాంగ సవరణ బిల్లులోని సెక్షన్ 2క్లాజ్ 5 కల్పిస్తుంది. రాష్ట్రపతి ఆదేశాలతో వాటిని తర్వాత నిర్వహించుకోవచ్చు.

# తీరం వైపు దూసుకొస్తున్న అల్పపీడనం

- వాయుగుండంగా మారే అవకాశం

విశాఖపట్నం హ్యూమన్‌రైట్స్ టుడే




నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం తమిళనాడు తీరం వైపు పశ్చిమ వాయువ్య దిశగా అల్పపీడనం కదులుతోందని వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**ఈ జిల్లాలకు అలర్ట్ :** అల్పపీడన ప్రభావంతో ఏపీలో ముఖ్యంగా కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ (మంగళవారం) నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఒకట్రొండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు(బుధవారం) రోజు నెల్లూరు, తిరుపతి, కాకినాడ, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ఒకట్రొండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే బుధవారం నాడు కృష్ణ, బాపట్ల, ప్రకాశం, విజయనగరం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ వర్షాలు మూడ్రోజులపాటు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది.

**అప్రమత్తంగా ఉండండి :** కోస్తా జిల్లాల్లో వరి, ప్రత్తి, పొగాకు ఇతర పంటలు సాగు చేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. వరి కోతలను రెండు మూడు రోజులపాటు వాయిదా వేసుకోవాలని ఇప్పటికే కోత కోసి పొలాల్లో ఉన్న వరి పంటను కుప్పలుగా వేసుకోవాలని సూచించింది. దక్షిణ కోస్తా ప్రాంతంలో మత్స్యకారులు వేట కోసం సముద్రం లోపలికి వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పింది. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ తెలిపింది. మధ్య భారతం మీదుగా వస్తున్న చలి గాలుల ప్రభావంతో ఛత్తీస్‌గఢ్ దానికి ఆనుకుని ఉన్న ఒడిషా, ఉత్తరాంధ్ర జిల్లాలు.. తెలంగాణకు ఆనుకుని కోస్తా ప్రాంతాల్లో చలి మరింత పెరిగింది. ఆదివారం విశాఖ ఏజెన్సీలోని జి.మాడుగులలో 5.6, కుంతలలో 5.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జి.మాడుగులలో ఈ ఏడాది నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ఇదే. శనివారం ఈ ప్రాంతంలో 8.9 డిగ్రీలు ఉండగా ఒక్క రోజులో 3 డిగ్రీలు తగ్గడం గమనార్హం. చలికాలం, అల్పపీడనం ప్రభావంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి..

# హైడ్రా కీలక ప్రకటన...ఆ ఇళ్లను కూల్చబోము

హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే




అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో హైడ్రా పేరు సంచలనంగా మారింది. అక్రమార్కుల గుండెల్లో ఇది రైళ్లు పరిగెత్తించింది. ప్రభుత్వ జాగాలను కబ్జా చేసి ఇళ్లు కట్టిన అక్రమార్కులకు దడ పుట్టించిన హైడ్రా నుంచి తాజాగా కీలక ప్రకటన వచ్చింది. ఆ ఇళ్లను కూల్చబోమంటూ ఆ సంస్థ కమిషనర్ రంగనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంతకీ ఎక్కడి నిర్మాణాల గురించి ఆయన ఈ కామెంట్స్ చేశారు? ఏ ప్రాంతంలోని ఇళ్లను కూల్చబోమని చెప్పారో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం.

**వాళ్లు సేఫ్! :** ఈ ఏడాది జులై నెల తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అయితే హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి తాము వెళ్లబోమని ఆయన క్లారిటీ ఇచ్చారు. 'గతంలో ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న నిర్మాణాల వైపు మేం వెళ్లబోం. అయితే ఎలాంటి పర్మిషన్స్ లేకుండా కడుతున్న వాటిని మాత్రం కూల్చక తప్పదు. నూతనంగా తీసుకున్న అనుమతులను పరిశీలిస్తాం. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా మాత్రం రాదు. వాళ్ల ఇళ్లను కూల్చేస్తా మనే ప్రచారాలను అస్సలు నమ్మొద్దు' అని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి అంగన్వాడీల్లో ఆధార్ క్యాంపులు



ఆంధ్రప్రదేశ్

చిన్న పిల్లలకు ఆధార్ కార్డుల జారీ కోసం ఈ నెల 17 నుంచి 20 వరకు, 26 నుంచి 28 వరకు రెండు విడతల్లో 7 రోజుల పాటు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం ప్రత్యేక క్యాంపులను నిర్వహించనుంది. రాష్ట్రంలో 0-6 ఏళ్ల పిల్లల్లో 11,00,823 మందికి ఆధార్ నమోదు కాలేదని గ్రామ, వార్డు సచివాలయ శాఖ గుర్తించింది. వారి కోసం అన్ని జిల్లాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు క్యాంపులను నిర్వహించాలని నిర్ణయించింది.

## పూరీ రత్నభాండాగారం మరమ్మతులు షురూ



ఒడిశా హ్యూమన్‌రైట్స్ టుడే

ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రత్న భాండాగారాన్ని ఈఏడాది జులైలో తెరిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పురావస్తుశాఖ ఆధ్వర్యంలో తాజాగా ఆలయ రత్న భాండాగారం మరమ్మతు పనులు ప్రారంభమైనట్లు మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ వెల్లడించారు. మరమ్మతుల కోసం మూడు నెలలు పడుతుందని పురావస్తు అధికారులు తెలిపారని అయితే, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు.

## జిల్లా కారాగారము భద్రతను పరిశీలించిన జిల్లా ఎస్పీ

కర్నూలు హ్యూమన్‌రైట్స్ టుడే

జిల్లా కారాగారము యొక్క భద్రత దృష్ట్యా కర్నూలు, పంచలింగాల దగ్గర ఉన్న జిల్లా కారాగారమును కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మంగళవారం సందర్శించారు. సెక్యూరిటి రివ్యూ కమిటి సంధర్భంగా అంతర్గత భద్రత పై జైలు అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కారాగారము పరిసరాలను, ఖైదీల గదులు, ఖైదీల కొరకు వచ్చే సందర్శకుల గదిని , ఖైదీలకు ఇచ్చే ఆహార పదార్థాల నాణ్యాతను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వారి యొక్క బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు జైలు జీవితాన్ని గుణపాఠంలా తీసుకుని జైలు నుండి విడుదల అయిన తర్వాత మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, భద్రత లోపాలు లేకుండా చూసుకోవాలని అంతర్గత భద్రతపై జైలు సెక్యూరిటి కమిటి వారితో మాట్లాడారు. భద్రత పరంగా ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టి తీసుకురావాలని, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేశారు. తదనంతరం జైలు పరిసరాలు పరిశుభ్రంగా , ఆహ్లాదకరంగా ఉన్నాయని జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేసి జైలు విజిటింగ్ బుక్ లో సంతకం చేశారు. ఈ భద్రత రివ్యూ కమిటి సమాశంలో జిల్లా కారాగారము పర్యవేక్షణాధికారి చంద్రశేఖర్, జిల్లా సబ్ జైళ్ళ అధికారి డి.నరసింహా రెడ్డి, డిప్యూటి జైలర్‌లు అనిల్ కుమార్ రెడ్డి, నాగరాజు, మెడికల్ ఆఫీసర్ డా. జగధీష్, డిసిఆర్‌బి సిఐ గుణశేఖర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్పపీడన ద్రోణితో పలు జిల్లాల్లో వర్షాలు



ఆంధ్రప్రదేశ్ హ్యూమన్‌రైట్స్ టుడే

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి బలపడి వాయుగుండంగా మారే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో మూడు రోజుల పాటు తమిళనాడు, ఏపీలోని కోస్తా, రాయలసీమలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు, బాపట్ల, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు రెయిన్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## వైన్స్‌లో దొంగల కలకలం

రంగారెడ్డి హ్యూమన్‌రైట్స్ టుడే

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేశంపేట్ ముఖ్య కుడులైన బైపాస్ దగ్గర్ గల లక్కీ వైన్స్‌లో అర్ధరాత్రి దొంగలు పడ్డారు. వైన్స్ యజమాని కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సుమారు 12 గంటలు సమయంలో వైన్ షాప్ వెనుక నుండి డోర్‌ని గడ్డపారతో పగలగొట్టి లోపలికి వచ్చారు అని తెలిపారు. పగలగొట్టిన గడ్డపారను అక్కడే వదిలేసి వెళ్లారు. దొంగలు దొంగలించిన మొత్తం 5000 రూపాయలు,మందును దొంగలించారని దాని విలువ 20వేల రూపాయలు ఉంటుంది అన్నారు. సిసి నిఘా నేత్రాలు ఉన్నప్పటికీను సీసీ నిఘా నేత్రాలను మరియు డివిఆర్‌లో ఉండే హార్డ్ డిస్క్‌తో సహా ఎత్తుకెళ్లారు.

# దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణన చేయాలని ధర్నా

- బిసి ప్రధాని దేశానికే సిగ్గుచేటు
- బిసిని ఆర్ఎస్ఎస్ చీఫ్‌గా నియమించాలి
- రెండు శాతం అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు సిగ్గుచేటు
- దేశ వ్యాప్త కూలగణన కొరకు ఢిల్లీలో గర్జించిన మేకపోతుల నరేందర్ గౌడ్




ఢిల్లీ హ్యూమన్‌రైట్స్ టుడే

దేశ వ్యాప్తంగా కులగణన కొరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మంగళవారం ఢిల్లిలో గర్జించారు. జంతర్ మంతర్ ధర్నా చౌక్‌లో ఏర్పాటు చేసిన మహా ధర్నాలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 1931 నాటి నుండి బీసీ రిజర్వేషన్లు తగ్గించుకుంటూ వస్తున్నారని ఆయన అభివర్ణించారు. రెండు శాతం అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించడం కేంద్ర ప్రభుత్వం దిక్కుమాలిన ఆలోచన అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి హిందూ నినాదం తప్పా ప్రజల ప్రగతి కొరకు చేసింది ఏమీ లేదన్నారు. రాహుల్ గాంధీ కులం మతంతో మాకు సంబంధం లేదని నరేందర్ గౌడ్ అన్నారు. మాకు కావలసింది కులగనణ అన్నారు. అమెరికా లాంటి దేశాల్లో బెగ్గింగ్ చేస్తే జైలు శిక్షలుంటాయని మన దేశంలో మూడు వందల కులాల జీవన వృత్తి అడుక్కోవడమని రికార్డుల్లో నమోదు చేశారని నరేందర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1992-93 లో బీసీ కమిషన్ ఏర్పాటులో 27శాతం రిజర్వేషన్లు 11శాతానికి తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆయన అభివర్ణించారు. మండల కమిషన్‌కు బిజెపి సీపీఐ సిపిఎం కాంగ్రెస్ వ్యతిరేకంగా వ్యవహరించాయని నేడు కాంగ్రెస్ తన తప్పును గ్రహించి కులగనణకు పూర్తి మద్దతిస్తుందన్నారు. బిజెపికి బీసీలపై ప్రేముంటే ఆర్ఎస్ఎస్ చీఫ్‌గా ఆలె శ్యామ్ జిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు ఉచితాల పేరుతో ప్రజలను సోమరిపోతులని చేస్తున్నారని మాజీ ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ్ చేస్తున్న వాదనను నరేందర్ గౌడ్ కొట్టిపారేస్తు వ్యాగ్యంగా మాట్లాడారు.

**నరేందర్ గౌడ్ శ్రమ వృధా కాదు మల్లు రవి :** తెలంగాణ రాష్ట్రంలో కులగణన అంతిమ దశలో ఉందని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. నరేందర్‌గౌడ్ ఏర్పాటు చేసిన ధర్నాకు సంఫీుభావం ప్రకటించి మాట్లాడారు. కులగణనకు బిజెపి సహకరించడం లేదన్నారు. విపి సింగ్‌ను బిజెపి బలవంతంగా గద్దె దించిందన్నారు. కులగణనకు దేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రం లో రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ 1931 నుంచి కులగణనకు ఆటంకలా నడుమ నలుగుతుందన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కులగణన అనుకూల వైఖరి ప్రదర్శిస్తూన్నారాన్నారు రాజ్యాంగ పదవుల కోసం శాసనకర్తలు కావాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణా మాట్లాడుతూ అంబానీకి 28 న్యూస్ చానల్స్ 21 న్యూస్ పేపర్స్ ఉన్నాయని అన్నారు. కేంద్రం ఈ డబ్ల్యూ ఎస్ కోటాను తీసుకువచ్చి బీసీలను మోసం చేసిందన్నారు. పూలే అంబెడ్కర్ బాటలో మేకపోతుల నరేందర్‌గౌడ్ నడుస్తున్నారని అన్నారు. అనంతరం సాధిస్తాం కులగణన అని ధర్నా చౌక్‌లో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామ కృష్ణంరాజు, గిరగని భిక్షపతి, ఎర్ర శ్రీహరి, కడబోయిన మల్లేష్ యాదవ్, తవటం సత్యం, దేశగాని నాగరాజు గౌడ్, కొత్త వినయ్ బాబు, మహేష్, బత్తుల మహేందర్ యాదవ్, కలల్ నరసింహులు, పెంట అజయ్ పటేల్, కాల్వ మధుబాబు, పొన్నం ఉపేందర్ నాయుడు, దామోదర్ పాల్గొన్నారు.

# రైతుల భూములు సిమెంట్ కంపెనీ పాలు

- కంపెనీలో మంత్రి తమ్ముగికి వాటాలు
- ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం
- 2008లో మంత్రి అనుచరుల పేరిట దొంగ పట్టాలు
- ఈ నెల 10న దక్కన్ సిమెంట్ కంపెనీకి బదలాయింపు
- బదులుగా శ్రీనుబాబుకు సిమెంట్ కంపెనీలో 50 శాతం వాటా
- పరిశ్రమల మంత్రి అయిండు ఉద్యోగాలు తెస్తడనుకుంటే
- తమ్మునికి సిమెంట్ కంపెనీ కోసం భూములు లాక్కుంటుండు
- ఇప్పటికే 200 ఎకరాల దాకా ధారాదత్తం
- మరో 100 ఎకరాలు రిజిష్టేషన్ చేయడానికి ప్రయత్నం
- బాధిత రైతులకు తిరిగి రిజిష్టేషన్ చేసే వరకు పోరాడుతం
- పలిమెల మరో లగచర్లగా మారుతుందని హెచ్చరిక
- మాజీ ఎమ్మెల్యే, మంథని బీఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్



పలిమెల హ్యూమన్‌రైట్స్ టుడే

మంత్రి శ్రీధర్‌బాబు తన తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటాల కోసం మారుమూల పలిమెల రైతుల భూములను అన్యాక్రాంతం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతుల భూములను సందర్శించిన ఆయన అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులతో కలిసి మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు శ్రీధర్‌బాబు అనుచరులైన వనం రాంచందర్‌రావు, చొప్పరి సదానందం, రొడ్డ బాపు, బండారి సదానందం, బొల్లెపల్లి వెంకటస్వామిగౌడ్, తాటి గోపాల్‌గౌడ్, పులి రాజేశం, తుల్సెగారి తిరుపతి పటేల్, పున్నం మధూకర్‌రెడ్డి, చల్ల జక్కిరెడ్డితో పాటు మరి కొంత మంది పేరిట 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీధర్‌బాబు విప్‌గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథని రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు గెలిచి పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200 ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీ పేరు మీదకు మార్పించారు. ప్రతిగా దక్కన్ సిమెంట్ కంపెనీలో ఆయన సోదరుడు శ్రీనుబాబుకు 50 శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తన తమ్మునికి సిమెంట్ కంపెనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధిత రైతులను పోలీసులతో బెదిరించి సదరు భూములను సిమెంట్ కంపెనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, సిమెంట్ కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఈయన మాత్రం ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి శ్రీధర్‌బాబే విప్‌గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు చెందాల్సిన సీలింగ్ భూములను తన అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని, ఇప్పుడు మంత్రిగా తన అనుచరుల పేరిట ఉన్న భూములను దక్కన్ సిమెంట్ కంపెనీకి బదలాయించి బదులుగా తన తమ్మునికి వాటాలు దక్కించుకున్నాడని తెలిపారు. ఇప్పటికైనా మంథని ప్రాంత ప్రజలు మేల్కొని శ్రీధర్‌బాబు నక్క వినయాలను గుర్తించాలని కోరారు. రైతుల పొలాల్లోకి ఎవరినీ అడగు పెట్టనిచ్చేది లేదని, భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి శ్రీధర్‌బాబే తిరిగి రైతులకు భూమిని బదలాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసి మరో భూ పోరాటం సాగించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం, మహదేవ్‌పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, నరివెద్ది శ్రీనివాస్, రాకేష్, కుమ్మరి సారయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ప్రచారానికి వినియోగించనున్న సంకల్పం గీతం

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
- సంకల్పం గీతంతో ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తామన్న జిల్లా ఎస్పీ
- గీత రచన, స్వరకల్పన, గానాన్ని అందించిన కాకర్ల గాంధీ మాష్టారును ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్




విజయనగరం హ్యూమన్‌రైట్స్ టుడే

మాదక ద్రవ్యాల నియంత్రణకు విజయనగరం జిల్లా పోలీసుశాఖ 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టి, ప్రజలను మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ చైతన్యపరుస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకుగాను ప్రత్యేకంగా రూపొందించిన 'సంకల్పం' గీతాన్ని, పోస్టర్లును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం జిల్లా పోలీసుశాఖలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ, వ్యసనపరులుగా మారుతున్న యువతను మత్తు, మాదక ద్రవ్యాలకు దూరం చేయడానికి జిల్లా పోలీసుశాఖ తమవంతు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టి, తరుచూ సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని కళాశాలలను సందర్శించి, యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాల ప్రభావం, ఒత్తిడితో డ్రగ్స్ వినియోగానికి అలవాటు పడవద్దని, 'బీ స్మార్ట్-డోన్ట్ స్టార్ట్' అన్న నినాదంతో యువతను ఒక్కసారి కూడా డ్రగ్స్ వినియోగించకుండా ఉండడమే శ్రేయస్కరమని కోరుతున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సంకల్పం కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకుగాను విజయనగరం పట్టణానికి చెందిన కాకర్ల గాంధీ మాష్టరు రచన, స్వర కల్పన, గానం చేసి, సంగీతాన్ని అందించి, ప్రత్యేకంగా రూపొందించిన గీతాన్ని ఆవిష్కరించామన్నారు. ఈ గీతాన్ని ఇకపై సంకల్పం ప్రచార కార్యక్రమంలోను, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలోను, సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్‌ను వినియోగించనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం, సంకల్పం గీతాన్ని రచన, స్వరకల్పన, గానం చేసి, సంగీతాన్ని అందించిన కాకర్ల గాంధీని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను, సర్టిఫికేటును అందజేసారు. అదే విధంగా నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో 'సంకల్పం' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సమర్ధవంతంగా పని చేసిన నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్‌ను కూడా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్బీ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, విజయనగరం రూరల్ సిఐ లక్ష్మణరావు, నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్, కాకర్ల గాంధీ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో మరో విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. నిన్న హైదరాబాద్‌లో ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే ఇవాళ మరో విద్యార్థి ఆత్మహత్య సంచలనంగా మారింది. హయత్ నగర్ పరిధిలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. లోహిత్ అనే విద్యార్థి హయత్ నగర్‌లోని నారాయణ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుకుంటున్నారు. అక్కడే హాస్టల్లో వుండి చదువు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అయితే సోమవారం రాత్రి హాస్టల్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఫ్రెండ్స్ వెళ్లి లోహిత్ వున్న గది తలుపులు కొట్టిన ఎంతకూ తీయక పోవడంతో పాఠశాల సిబ్బందికి తెలిపారు. దీంతో లోహిత్ గది వద్దకు వచ్చిన సిబ్బంది గది తలుపులు తెరిచి చూడగా లోహిత్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది లోహిత్‌ను ఆస్ప త్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం లోహిత్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. షాక్ తిన్న లోహిత్ కుటుంబ సభ్యులు పాఠశాలకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. పాఠశాల సిబ్బందితో లోహిత్ కుటుంబ సభ్యులు, బంధువులు వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం చేయాలని పాఠశాల ఎదుట బైఠాయించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు హాస్టల్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి లోకేష్



అమరావతి హ్యూమన్‌రైట్స్ టుడే

మంగళగిరి చేనేతలంటే ఆయనకు వల్లమాలిన అభిమానం. చేనేతలు తమ ఆత్మబంధువులని చెప్పే మంత్రి నారా లోకేష్ కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరణలో అభిమానాన్ని చూపుతుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మంగళగిరి చేనేతలకు మంత్రి నారా లోకేష్ తోపాటు ఆయన భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి అనధికార బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. అవకాశం వచ్చిన ప్రతిసారీ మంగళగిరి చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎయిమ్స్‌లో కాన్వకేషన్ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి చేనేతలు నేసిన శాలువను ఆమెకు బహూకరించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర ప్రముఖులను కలిసిన పుడు కూడా ఆయన మంగళగిరి శాలువాలతోనే వారిని సత్కరించారు. లోకేష్ భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి మంగళగిరి చీరలను ధరిస్తూ వాటి ప్రాశస్త్యాన్ని ప్రమోట్ చేస్తూ వస్తున్నారు. ఇది లావుండగా ప్రతిపక్షంలో ఉండగానే మంత్రి లోకేష్ మంగళగిరిలో వీవర్స్ శాలను ఏర్పాటుచేసి, ఇక్కడి చేనేతలు తయారు చేసిన వస్త్రాల మార్కెటింగ్ కోసం టాటా టనేరియాతో అనుసంధాన వ్యవస్థను ఏర్పాటు చేశారు. పతనావస్థకు చేరుతున్న మంగళగిరి చేనేతను పునరుజ్జీవింప జేసేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి మంగళగిరిలోని చేనేతలు మురిసిపోతున్నారు.

## దేశ వ్యాప్తంగా క్లెయిమ్ చేసుకోని నిధులు రూ.880 కోట్లు




న్యూ ఢిల్లీ హ్యూమన్‌రైట్స్ టుడే

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్లో కాలపరిమితి గడువు పూర్తయ్యాక (మెచ్యూర్టీ) ఎవరూ క్లెయిమ్ చేసుకోని (అన్ క్లెయిమ్డ్) బీమా పరిహార నిధులు రూ.880.93 కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ లెక్కల ప్రకారం గడువు తీరినా బీమా ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోని పాలసీదార్లు 3,72, 282 మంది ఉన్నట్లు మంత్రి లోక్ సభలో పేర్కొన్నారు.

## వైజాగ్, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్



ఆంధ్రప్రదేశ్ హ్యూమన్‌రైట్స్ టుడే

వైజాగ్‌లో మెట్రో ప్రాజెక్టులో ఫస్ట్ ఫేజ్ 46.23కిలోమీటర్ల మేర 3 కారిడార్ల నిర్మాణానికి నిర్ణయం. మెట్రో లైన్ కారిడార్ 1: విశాఖ స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34.4 కి.మీ. కారిడార్ 2: గురుద్వార్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 5.08 కిలోమీటర్లు. కారిడార్ 3: తాటిచెట్లపాలెం నుంచి చిన వాల్తేరు వరకు 6.75 కి.మీ రెండో దశలో కారిడార్ 4: కొమ్మాది నుంచి భోగాపురం ఎయిర్ పోర్టు వరకు 30.67కిలోమీటర్ల వరకు మెట్రో లైన్. అలాగే విజయవాడలో మొదటి దశలో మెట్రో లైన్ కారిడార్ 1: గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్, కారిడార్ 2: పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు రెండో దశలో కారిడార్ 3: పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి వరకు మెట్రో నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఏపీ కూటమి ప్రభుత్వం.

## ఏపీ డిప్యూటీ సీఎంకు షాక్..షిప్ సీజ్ చేయడం సాధ్యం కాదన్న కలెక్టర్




ఆంధ్రప్రదేశ్ హ్యూమన్‌రైట్స్ టుడే

కాకినాడ పోర్టులో స్టెల్లా నౌక వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. స్టెల్లా షిప్‌ను సీజ్ చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే షిప్ సీజ్ చేయడం కుదరదని కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ పరోక్షంగా తేల్చేశారు. అసలు రేషన్ బియ్యం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు..? ఎక్కడ నిల్వ చేశారనే దానిపై దర్యాప్తు జరుగుతోందని అది తేలే వరకు సీజ్ చేయడం కుదరదని కలెక్టర్ వెల్లడించారు.

## మహిళ రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ మరో ముందడుగు

- జిల్లా షీ టీం ఆధ్వర్యంలో ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీస్ అక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ
- ప్రతి పోలీస్ స్టేషన్లో "పోలీస్ అక్క" పేరుతో మహిళ కానిస్టేబుల్ ఎంపిక
- షీ టీంతో కలసి పని చేస్తూ పాక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఈవ్ టీసింగ్,మహిళ చట్టాలపై ఆవాహన కల్పించనున్న పోలీస్ అక్క

రాజన్న సిరిసిల్ల జిల్లా హ్యూమన్‌రైట్స్ టుడే

సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక కల్యాణ మండపంలో జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పోలీస్ అక్కా" కార్యక్రమాన్ని మంగళవారం రోజున ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళా రక్షణకు ప్రథమ బాధ్యతగా తీసుకుంటూ మహిళ రక్షణయే ధ్యేయంగా జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే "పోలీస్ అక్క" పేరుతో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన వారు షీ టీమ్‌కి సహాయకంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ విద్యార్థులకు పోక్సో యాక్ట్, సెక్సువల్ హర్స్మెంట్, ఈవ్ టీసింగ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటుగా విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారు



సంప్రదించే విధంగా షీ టీమ్, డయల్ 100, పోలీస్ అక్క నంబర్లు ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో వేదికగా విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఆకతాయిల అటకట్టిస్తూ సత్ఫలితలు సాధిస్తున్న జిల్లా షీ టీమ్. జిల్లాలో ఏర్పాటు చేసిన షీ టీం విద్యార్థులమహిళల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఈ సంవత్సరం 52 మంది ఆకతాయిలను రెండ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం మహిళలను, విద్యార్థులను వేధిస్తున్న వారిపై 60 పెట్టి కేసులు, 44 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ట్రైని ఎస్.ఐ వీనిత, షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీమ్ సిబ్బంది, మహిళ కానిస్టేబుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల నిరసనపై సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్

హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లచొక్కాలు ధరించి, చేతులకు బేడీలతో మంగళవారం అసెంబ్లీకి వచ్చారు. లగచర్ల రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు వినూత్నంగా బేడీ లు వేసుకుని మరీ సభకు వచ్చారు. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే నిరసనపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బేడీలు వేశారు తప్ప కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలేదని ఈ ఘటనతో కేటీఆర్, హరీష్ దొరతనం మరోసారి బయటపడిందని అన్నారు. నిరసనలో కూడా బీఆర్ఎస్ నేతల్లో సమానత్వం లేదన్నారు. నిరసనల్లో కూడా తమ దురంకారాన్ని ప్రదర్శించారని మండిపడ్డారు. రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదన్నారు. టీఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారని గుర్తుచేశారు. కనీసం అప్పుడు అధికారుల మీద చర్యలు కూడా లేవన్నారు. రైతులకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయి చర్యలు కూడా తీసు కున్నారని తెలిపారు. సభలో వాళ్ళు పెట్టిన రూల్స్‌పై వాళ్ళే అభ్యంతరం చెప్పడం ఏంటన్నారు. గతంలో వెల్‌లోకి వస్తే సభ నుంచి సస్పెండ్ చేసేవారని.. కానీ ఇప్పుడు వాళ్లు పెట్టిన నిబ ంధనలనే వాళ్లు కాలరాస్తున్నారంటూ



మంత్రి సీతక్క తీవ్రస్థా యిలో విరుచుకుపడ్డారు.

హాట్‌హాట్‌గా అసెంబ్లీ సమావేశాలు : కాగా అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా నడిచాయి. రాష్ట్రంలో అప్పుల అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడిచింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి హరీష్ రావులు సవాళ్ల ప్రతిసవాళ్లు చేసుకున్నారు. ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్‌రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇస్తూ 2024 నవంబర్ వరకు ప్రభు త్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయా ంలో రూ.4 లక్షల కోట్ల అప్పులు చేశామని చెప్పుకొచ్చారు. అయితే మాజీ మంత్రి హరీష్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" అని భట్టి సవాల్ విసరగా.. అందుకు మాజీ మంత్రి హరీష్ రావు సిద్ధమే అని తెలిపారు. భట్టి సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. అప్పులపై చర్చకు సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు.

## స్పోర్ట్స్ బైక్‌లతో రేసులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు

తిరుపతి హ్యూమన్‌రైట్స్ టుడే

తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐ.పి.యస్ ఆదేశాల మేరకు, తిరుపతి టౌన్ డి.యస్.పి జే.వెంకటనారాయణ ఆధ్వర్యంలో యస్.వి.యు పి.యస్ సి.ఐ యం. రామయ్య మరియు సిబ్బందితో కలిసి తిరుపతి టౌన్ పరిధిలోని యస్.వి.యు పి.యస్, అలిపిరి పి.యస్ పరిధి ప్రాంతాల్లో, ఫ్లై ఓవర్ రోడ్లు, జూపార్క్ రోడ్డుల్లో స్పోర్ట్స్ బైక్‌లతో రేసులు నిర్వహించే వారిపై, ప్రమాదకర విన్యాసాలు చేస్తూ వీడియోలు ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలో పోస్టు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా 7 బైక్‌లను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి, కేసులు నమోదు చేసి ఆర్‌టిఓకు నివేదించారు. తిరుపతి పట్టణంలోని రహదారులు, ఫ్లై ఓవర్లు, జూపార్క్ రోడ్డులు మరియు ఇతర ప్రాంతాల్లో స్పోర్ట్స్/రేస్ బైక్‌లతో ప్రమాదకరమైన స్టంట్స్ చేస్తూ, అతివేగంతో నడుపుతూ శబ్ద కాలుష్యం సృష్టించే వారిపై మరియు నంబర్ ప్లేటు లేని బైక్ లతో నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచబడుతుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై %దీమీ% చట్టం మరియు మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, అరెస్టు చేసి, వారి వాహనాలు స్వాధీనం చేసుకుని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

పోలీసుల హెచ్చరిక : భద్రతా నిబంధనలు మరియు రహదారి రూల్స్ ఉల్లంఘనకు భారత న్యాయ సంహిత మరియు మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయి. ఈ రకమైన స్టంట్స్ మరియు రేసులు ప్రాణాలను ప్రమాదంలో పడేయటమే కాకుండా యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉంది. రహదారిపై అల్లర్లు, ప్రమాదకర డ్రైవింగ్ చేసిన వారిపై జీవితాంతం




డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, భారీ జరిమానాలు వంటి శిక్షలు అమలు అవుతాయి.

విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు విజ్ఞప్తి : విద్యార్థులు తమ భవిష్యత్తును రక్షించుకోవడానికి రహదారి నిబంధనలను కచ్చితంగా పాటించాలి. తల్లిదండ్రులు తమ పిల్లల బైక్ వినియోగంపై కఠినంగా పర్యవేక్షణ చేయాలి. ప్రజలందరూ రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని పోలీసులు కోరారు.

## ఆ ఇళ్లకు ఈఎంఐలు మీరు చెల్లిస్తారా కవిత సూటి ప్రశ్న

హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే

మూసీ నది అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయి ంచడం వాస్తవం కాదా అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో తెలిపారు. దీనిపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. మూసి నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోందని.. కానీ 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు నిర్దిష్టమైన సమాచారం తమ వద్ద ఉందన్నారు. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈరోజు సభకు చెప్పిందన్నారు. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించిందని సూటిగా ప్రశ్నించారు. మూసి కోసం రూ 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన అడిగారని అన్నారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే... ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతామని స్పష్టం చేశారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని.. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవాస్తవమని స్పష్టమవుతోందన్నారు. ఈ



ఏడాదిలో ఏపీలోనే సెన్సేషనల్ కేసు ఇది. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని. ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలన్నారు. కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా అంటూ ఎమ్మెల్సీ కవిత మండలిలో ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు.

## కాబోయే తెలంగాణ సీఎం భట్టినే

- అసెంబ్లీలో హరీష్ రావు సంచలనం..!!

హైదరాబాద్ హ్యూమన్‌రైట్స్ టుడే

భవిష్యత్తులో భట్టినే సీఎం కానున్నారని అసెంబ్లీలో హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే.. బ్లాక్ షర్ట్స్ వేసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడారు. భట్టి విక్రమార్క సీఎం కావాలని కోరుకుంటున్నామన్నారు హరీష్ రావు. భవిష్యత్తులో సీఎం అయితారామే అని కూడా అసెంబ్లీలో హరీష్ రావు పేర్కొన్నారు. 7 లక్షల కోట్ల అప్పు అని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క ఏడాది పాలనలో చేసిన అప్పు రూ.1,27,208.. ఇలానే కొనసాగితే 5 ఏళ్లలో అయ్యే అప్పు రూ. 6,36,040 కోట్లు అని వివరించారు హరీష్ రావు. ఇక అంతకు ముందు బ్లాక్ షర్టులతో అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రావడం జరిగింది. నిన్న లగచర్ల ఘటనపై చర్చకు అనుమ తించకపోవడంతో నిరసన తెలియజేస్తూ బ్లాక్ షర్టలతో అసెంబ్లీకి వచ్చారు




బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. ఈ తరుణంలోనే అసెంబ్లీలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు వినూత్న నిరసన చేపట్టారు. చేతులకు బేడీలు వేసుకొని నిరసన తెలిపారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు.

## మంగళగిరి ఎయిమ్స్‌కు 10 ఎకరాలు



ఆంధ్రప్రదేశ్ హ్యూమన్‌రైట్స్ టుడే

మంగళగిరి ఎయిమ్స్‌కు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్న చంద్రబాబు ఈ సందర్భంగా మాట్లాడారు. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ అని, మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుం దనే నమ్మకం తనకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు 10 ఎకరాలు ఇస్తామని వెల్లడించారు.

## ఇక బిగ్‌బాస్‌కు హోస్ట్‌గా చెయ్యను



కన్నడలో బిగ్ బాస్ రియాల్టీ షో ప్రారంభమైన పటి నుంచి దానికి హోస్ట్‌గా వ్యవహరిస్తున్న హీరో కిచ్చా సుదీప్ రాబోయే సీజన్స్‌కు తాను హో స్ట్‌గా చేయనని గతంలో ట్విట్టర్ ద్వారా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా సుదీప్ వివరణ ఇచ్చారు. 'అక్కడ నేను ఎంత కష్టపడినా పెద్దగా ఫలితం ఉండటం లేదు. ఇతర భాషల్లో బిగ్‌బాస్‌కు వచ్చినంత ఆదరణ, గుర్తింపు ఇక్కడ రావడం లేదు. దీనికి మరింత గౌరవం రావాలని తప్పుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు.